బీమా చెక్కును మృతుడు సులేమాన్ భార్యకు అందజేస్తున్న బీరం హర్షవర్ధన్‌రెడ్డి

క్యాడర్‌ను కాపాడడంలో బీఆర్ఎస్సే ఆదర్శం

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- ఎల్లూరులో కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేత

కొల్లాపూర్, జనవరి 29: పార్టీ సిద్ధాంతం కోసం పనిచేసిన కార్యకర్తలను కాపాడుకోవడంలో ఇతర పార్టీలకు బీఆర్ఎస్ పార్టీ ఆదర్శంగా నిలుస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లూరుకు చెందిన పార్టీ కార్యకర్త సులేమాన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో, బీఆర్ఎస్ పార్టీ నుంచి మంజూరైన బీమా చెక్కును బీరం హర్షవర్ధన్‌రెడ్డి సోమవారం, మృతుడి భార్య వాసిమునీషకు గ్రామానికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రామచందర్‌యాదవ్, ఎల్లూరు సర్పంచ్ బండి లక్ష్మీదేవమ్మరాముడు, మాజీసర్పంచ్ చంద్రశేఖర్‌శెట్టి ఉన్నారు.

సింగవట్నంలో పరామర్శ

మండల పరిధిలోని సింగవట్నంలో పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందిన డీలరు జయరాములు కుటుంబసభ్యులను ఓదార్చారు. అదే గ్రామంలో మృతిచెందిన బాలమ్మ కుటుంబాన్ని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన మద్దిలేటిని వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించారు. రెంగ్రోజుల కిందట గ్రామంలో మెయిన్ రోడ్డులో రెండు దుకాణాల్లో దొంగలుపడి నగదు ఎత్తుకెళ్లడంతో బాధలో ఉన్న షాపుల యజమానులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జింకల కిరణ్‌కుమార్, నాయకుడు ఆదిరాలయాదన్నగౌడ్, జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు ఉన్నారు.

ఓటరు దరఖాస్తులు త్వరగా పరిశీలించాలి

- 8న తుదిజాబితా విడుదల
- తాసీల్దార్లు, ఆర్డీవోల వీసీలో కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జనవరి 29: నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ తాసీల్దార్లను ఆదేశించారు. ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కోసం ఫామ్ 6, 7, 8ల ద్వారా అందిన దరఖాస్తుల నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తులపై అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావుతో కలిసి తాసీల్దార్లు, ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల బీఎల్‌వోల వారీగా వచ్చిన ఫారం 6,7,8 దరఖాస్తుల ఫారాలు పరిశీలించి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 8వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల కానుందని, తప్పుల్లేకుండా ఓటర్ల జాబితాను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఆర్డీవోలు, తాసీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఫారం 6 ద్వారా వచ్చిన దరఖాస్తులు 5,796, ఫారం 7 ద్వారా 3,687, ఫారం 8 ద్వారా 2,987 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే బినామీ పేర్లతో కొనసాగే రేషన్ షాపుల వివరాలను, నూతన రేషన్ షాపులకు నమోదు చేసుకున్న దరఖాస్తులను వెంటనే అందించాలని ఆదేశించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఉన్నారు.

పెండింగ్ నిధులు విడుదల చేయాలి

నాగర్‌కర్నూల్, జనవరి 29: రాష్ట్రంలో గత ఏడాదిలో పెండింగ్‌లో ఉన్న వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలకు సంబంధించిన మెస్ బిల్లులు సుమారు రూ.6,300 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా పెంచిన మెస్ చార్జీలు క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదని, వార్డెన్లు అప్పులుతెచ్చి హాస్టళ్లను నడుపుతున్నారని అన్నారు. ఆరేళ్లుగా రాష్ట్రంలో 7,200 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో తొలగించిన స్కావెంజర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, ఉపాధ్యక్షుడు కార్తీక్, రామకృష్ణ, నాయకులు రవి, శివ, వినయ్, చందు, అభి పాల్గొన్నారు.

వీసీలో మాట్లాడుతున్నకలె క్టర్‌ఉ దయ్‌కుమార్

ప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జనవరి 29: ప్రజావాణికి వస్తున్న ఫిర్యాదులపై జిల్లా అధికారులు దృష్టి సారించి, వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి ద్వారా 26 ఫిర్యాదులు అందగా, అందులో 21 ఫిర్యాదులు ధరణి సమస్యలపైనే అందాయి. పంచాయతీరాజ్‌కు సంబంధించి మూడు ఫిర్యాదులు, వైద్య, ఆరోగ్యశాఖకు సంబంధించి ఒకటి చొప్పున దరఖాస్తులు అందాయి. సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. నల్లమల అటవీ ప్రాంతాల్లోని ఆయా చెంచు ఆవాసాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పలువురు చెంచులు వినతిపత్రాలు ఇవ్వడంతో ఆయాశాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని వారు ఆదేశించారు. ఈ సందర్భంగా ఉద్యోగం, ఉపాధి, పెన్షన్ మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.

బీఆర్ఎస్ నాయకునిపై కాంగ్రెస్ దాడి

గాయపడిన మల్లేశ్

అమ్రాబాద్, జనవరి 29: అమ్రాబాద్ మండలంలోని వంగురోనిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పంబలి మల్లేశ్‌పై సోమవారం కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడంతో తలకు గాయమైంది. గ్రామంలో పబ్లిక్ బోరు నుంచి ఇంటి నిర్మాణానికి నీటిని వినియోగించుకుంటున్న ఓ వ్యక్తి విషయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడ్డు చెబుతుండగా మల్లేశ్ సర్దిచెప్పేందుకు ప్రయత్నించగా, ఆగ్రహంతో దాడి చేశారని, ఇటువంటి దాడులు హేయమైన చర్య అని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కల్వకుర్తి, జనవరి 29 : మున్సిపాలిటీలోని బాలరాంనగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నా యకుడు కృష్ణయ్య కుటుంబాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పరామర్శించారు. కృష్ణయ్య తండ్రి మైబూ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వారు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం రూ.5వేలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం పాల్గొన్నారు.

ఉర్సేషరీఫ్ జాతరకు ఎంపీకి ఆహ్వానం

కల్వకుర్తి, జనవరి 29 : మండలంలోని జీడిపల్లి గ్రామంలో నిర్వహించనున్న హజ్రత్ ఖాజ బందెనవాజ్ ఉ ర్సే షరీఫ్ జాతరకు రావాలని కోరు తూ సోమవారం జీడిపల్లి సర్పంచ్ కల్పన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎంపీ రాములను ఆహ్వానించారు. వారి వెంట కృష్ణయ్య, ఉపసర్పంచ్ ఖాజ, బీఆర్ఎస్ నాయకులు శివ, ఏకాంబరం, భారతజాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గణేశ్ ఉన్నారు.

ఎంపీ రాములునుఆ హ్వానిస్తున్నజీ డిపల్లి గ్రామస్తులు

పోలీస్ ప్రజావాణికి ఐదు ఫిర్యాదులు..

నాగర్‌కర్నూల్, జనవరి 29 : ఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి ద్వారా వివిధ సమస్యలపై ఐదు ఫిర్యాదులు అందాయి. ఫ్యామిలీ తగాదాపై ఒక ఫిర్యాదు, భూ సమస్యపై ఒకటి, ఇతర సమస్యలపై మూడు ఫిర్యాదులందాయని పోలీసులు తెలిపారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్, అధికారులు

నాణ్యతా ప్రమాణాలు పాటించండి

శ్రీశైలం, జనవరి 29 : శ్రీశైల క్షేత్రానికి వచ్చే యాత్రికుల అవసరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించకుండా పనులు వేగవంతం చేయాలని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణిరెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం శానిటేషన్, ఇంజినీరింగ్ అధికాలతో లడ్డూపోర్టు, అన్నదాన భవనాలు, బస్టాండ్‌లో వసతులను పరిశీలించారు.

టైంపాస్‌కోసం ఉద్యోగం చేస్తున్నారా..?

మండలసభలో ఏఈ లలితను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

- వెల్దండ మండలసభలో అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే కశిరెడ్డి

వెల్దండ, జనవరి 29 : ఉద్యోగులు ప్రజల సమస్యలు తీర్చడానికా.. లేక టైంపాస్ కోసం ఉద్యోగం చేస్తున్నారో చెప్పాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మండలసభలో మిషన్ భగీరథ, మైనర్ ఇరిగేషన్ అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సోమవారం మండల సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం ద్వారా వచ్చే నీరు చాలా తక్కువ అని, లెక్కల్లో మాత్రం అంతులేదని, నీళ్లు ఇవ్వకుండా బిల్లులు ఎందుకు చేస్తున్నారని ఆర్‌డబ్ల్యూస్ ఏఈ లలితను ప్రశ్నించారు. ప్రజల సొమ్ము కాంట్రాక్టర్లు తింటున్నారని, ప్రజాప్రతినిధులు, అధికారులు వారికి ఎందుకు వంత పాడుతున్నారని ప్రశ్నించారు. పని చేయని అధికారులను గుర్తించాలని, మండలసభలు నిర్వహించేది టైంపాసుకు కాదన్నారు. గ్రామాల్లో ఇండ్ల మీదుగా వ్రేళాడుతున్న విద్యుత్‌వైర్లను వెంటనే గుర్తించి తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు సర్పంచులను ఎమ్మెల్యే కశిరెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్‌లు సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, ఎంపీపీ విజయ, వైస్ ఎంపీపీ శాంతి, ఎంపీడీవో శ్రీనివాసులు, తాసీల్దార్ రవికుమార్ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు ఉన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకుందాం..

పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం చెర్కూర్ గ్రామంలో జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్‌తో కలిసి గ్రామంలో రూ.25లక్షలతో నిర్మించిన రైతువేదిక, రూ.21 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానాలను ప్రారంభించారు. జెడ్పీటీసీ విజితారెడ్డి, ఎంపీపీ విజయ, వైస్‌ఎంపీపీ శాంతి, సర్పంచ్ రేవతి, ఉపసర్పంచ్ నర్సింహ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భూపతిరెడ్డి, విండో డైరెక్టర్ మట్టవెంకటయ్య, జిల్లెల రాములు, రవిగౌడ్, సురేందర్‌రెడ్డి ఉన్నారు.

సంక్షేమానికే పెద్దపీట :ఎమ్మెల్యే

కల్వకుర్తి, జనవరి 29 : గ్రామాల్లో, మున్సిపాలిటీలో అభివృద్ధి, సంక్షేమానికే పెద్దపీట వేస్తానని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని సోమవారం జంగారెడ్డిపల్లి, పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పనులు నాణ్యతగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం నిర్వహించాలి

- ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 29 : ప్రయోగ పరీక్షలను ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. సోమవారం జిల్లా కేం ద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు మూడు విడుతలుగా ని ర్వహించాలని సూచించారు. విద్యార్థులకు టా యిలెట్స్, తాగునీటి వసతి కల్పించాలన్నారు. సీసీ కామర్స్ ఆధ్వర్యంలో ప్రయోగ పరీక్షలు నిర్వహించాలని, ఏ రోజు నిర్వహించిన ప్రయోగ పరీక్షల మార్కులు అదేరోజు ఆన్‌లైన్‌లో నమోదు చే సి సబ్మిట్ చేయాలన్నారు. ప్రయోగ పరీక్షలు ఉద యం 9గంటల నుంచి 12గంటల వరకు, 2గంటల నుంచి 5గంటల వరకు నిర్వహించాలని చెప్పారు.

నేడు జెడ్పీ సమావేశం

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 29 : జిల్లా కేంద్రంలోని ఎస్‌జేఆర్ ఫం క్షన్ హాల్‌లో ఈనెల 30న మంగళవా రం జిల్లా స్థాయి ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఉషా ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జెడ్పీ చైర్మన్ అధ్యక్షతన ప్రా రంభమయ్యే ఈ సమావేశానికి మం త్రి, ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీలకు సమావేశం అజెండా, అంశాలతో సమాచారం పంపామని తెలిపారు.

విద్యార్థుల ఎంపిక

తెలకపల్లి, జనవరి 29: దక్షిణ భారతదేశ శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక గణిత ప్రదర్శన పోటీలకు మండల కేంద్రానికి చెందిన కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం విజయవాడలో పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థులు సాయి, సాత్విక్, రోహిత్, తేజ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

చెకుముకి పరీక్ష

కల్వకుర్తి రూరల్, జనవరి 29 : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక సమగ్రశిక్షల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి పరీక్షకు విద్యార్థులకు చాలా ఉపయోగకరమని ఎంఈవో బాసూనాయక్ అన్నారు. కార్యక్రమంలో నెహ్రూప్రసాద్, లక్ష్మీనర్సింహరావు ఉన్నారు.

స్టాఫ్‌నర్సుల ఎంపిక

చారకొండ, జనవరి 29 : ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్‌నర్స్ ఫలితాల్లో మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అబ్బాస్, జ్యోతిశ్వరి స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. గ్రామంలో ఇద్దరికి స్టాఫ్‌నర్స్ ఉద్యోగాలు సాధించడంతో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

విచారణ చేపట్టాలి

ఉప్పునుంతల, జనవరి 29: మండలంలోని 8 పంచాయతీల్లో వివిధ పథకాలకు సంబంధించి ప్రభుత్వ నిధుల దుర్వియోగంపై విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాకేంద్రంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

అమ్రాబాద్, జనవరి 29: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల చెంచులకు ఐటీడీఏ అధికారులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారికి వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు.

రెడ్‌క్రాస్ సేవలు విలువైనవి

బ్లడ్‌బ్యాంక్ భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, జనవరి 29: నాగర్‌కర్నూల్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవా కార్యక్రమాలు ఎనలేనివని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రానికి సమీపాన నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి భవనాన్ని వాడుకలోకి తేవాలని సూచించారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అక్కడే ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఆయన వెంట సొసైటీ కార్యదర్శి రమేశ్‌రెడ్డి, వైస్‌చైర్మన్ శ్రీధర్, కుమార్, కౌన్సిలర్ రాజ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించాలి

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, జనవరి 29 : గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అందించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం ఐకేపీ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పేదలకు అందించాలని, అధికారులు బాధ్యతగా పనిచేయాలని చెప్పారు. అనంతరం సర్పంచులకు ఎమ్మెల్యే, ఎంపీపీ సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దేవన్న, తాసీల్దార్ సలీమొద్దిన్, ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీ, విండోచైర్మన్ నర్సయ్య, ఏఈలు శ్రీనివాసులు, మధు, సుధాకర్ ఉన్నారు.

బీటీరోడ్ల నిర్మాణం నిర్లక్ష్యంపై ఆగ్రహం

కోడేరు, జనవరి 29 : మండలంలోని వివిధ గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణం పనులను పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం ఎంపీపీ వెంకట్‌రాధ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. పలువురు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు మాట్లాడుతూ పనులు ఏండ్ల తరబ డి కొనసాగుతుండటంతో వాహనదా రులు తీ వ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు. స్పందించిన వైస్ ఎం పీపీ శ్రీ నువాస్‌రావు రోడ్లపై కంకర వేసి వదిలేయడం తో వాహనాలు వెళ్లలేని దుస్థితి ఏర్పడిందన్నా రు. సదరు కాంట్రాక్టర్‌పై కోర్టులో కేసులు వే యాల్సి వస్తుందని వెంటనే చర్యలు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ ఏఈ రవికుమార్‌ను ఆదేశించారు. సర్పంచుల పదవీకాలం ఈనెలాఖరుతో ముగియనుండటంతో మరో ఆరు నెలలపాటు పదవీకాలాన్ని పొడిగించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు.

ఆయిల్‌పాంతో అధిక దిగుబడి

బిజినేపల్లి, జనవరి 29: రైతులు ఆయిల్‌పాం సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందవచ్చని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమాధికారి సురేశ్, నాబార్డు జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ అఖిల్ అన్నారు. సోమవారం మండలంలోని కారుకొండలో సాగు చేస్తున్న ఆయిల్‌పాం తోటలను సందర్శించారు. క్షేత్ర రైతులైన నిర్వహణకు అయే ఖర్చు, ప్రభుత్వపరంగా వచ్చే సబ్సిడీల గురించి వివరించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డివిజన్ ఉద్యానవన శాఖాధికారి మహేశ్వరి ఉన్నారు.

బెల్ట్ షాపులను మూసివేయిస్తాం

బిజినేపల్లి, జనవరి 29: గ్రామాల్లోని యువత, ప్రజల అభిప్రాయం మేరకు మూడు రోజుల్లో మద్యం బెల్ట్ దుకాణాలను మూసివేయిస్తామని ఎక్సైజ్ సీ.ఐ ఏడుకొండలు అన్నారు. సోమవారం బిజినేపల్లిలో చైతన్య యువజన సంఘం, అభ్యుదయ హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా సీ.ఐ ముఖ్యఅతిథిగా పాల్గొని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వినోద్, రవి, సర్పంచ్ అమృత్‌రెడ్డి, ఎంఈవో భాస్కర్‌రెడ్డి, మల్లేశ్, పర్వతాలు, తిరుపతిరెడ్డి, నర్సింహారెడ్డి, లోకకృష్ణ,నర్సప్ప, భగవంత్‌గౌడ్ పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

పెద్దకొత్తపల్లి, జనవరి 29: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చంద్రకల్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌నర్సింహ, ఎంపీటీసీ ఇందిరా, అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు రవికుమార్, నర్సింహ, ప్రభాకర్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శ్రీశైల దేవస్థానానికి విరాళాలు

శ్రీశైలం జనవరి 29: శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దేవస్థానం నిర్వహిస్తున్న వివిధ పథకాలకు భక్తులు విరాళాలు ఇచ్చారు. సోమవారం హైదరాబాద్‌కు చెందిన మురళి కుటుంబసభ్యులు రూ.5.5లక్షల విలువ గల బంగారు, వెండి పుష్పాలను స్వామిఅమ్మవార్లకు విరాళంగా ఇచ్చారు. ఏఈవో మోహన్‌కు 82 గ్రాములు గల 8 తామరపువ్వులు, 40 గ్రాములు గల 110 వెండి పుష్పాలను అందించారు. అదే విధంగా అన్నదాన పథకానికి ఖమ్మంకు చెందిన శివరామకృష్ణ దంపతులు లక్ష రూపాయలు, పశ్చిమ గోదావరి భీమవరానికి చెందిన రామకృష్ణ దంపతులు లక్ష రూపాయలు, రంగారెడ్డిజిల్లాకు చెందిన నందీశ్వరరెడ్డి లక్ష పదివేల రూపాయలు, గోసంరక్షణ నిధికి చెన్నైకి చెందిన రమేశ్‌రెడ్డి కుటుంబసభ్యులు లక్ష రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు.

అగ్నిమాపక శాఖకు నూతన బోట్

నాగర్‌కర్నూల్, జనవరి 29: నాగర్‌కర్నూల్ అగ్నిమాపక శాఖకు నూతన బోట్ సౌకర్యం కలిగింది. ఈమేరకు సోమవారం నాగర్‌కర్నూల్‌లోని కేసరి సముద్రం చెరువులో అధికారులు మాక్‌డ్రిల్ నిర్వహించారు. అత్యవసర పరిస్థితులైన వరదలు, నదులు, చెరువులు, సరస్సుల్లో ప్రమాదాలు జరిగినప్పుడు రక్షించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★ అప్పన్నపల్లి ఫోర్డ్ షోరూం వెనకాల మెయిన్ రోడ్డుకు దగ్గర్లో 30 ఫీట్ రోడ్డు గల ఈస్ట్ 100 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 165 గజాలు, 180 గజాలు కొత్త ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర: 99492 07569, 95428 99989. NT-MBNR

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899. NT-319424-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W) Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794

శ్మశానవాటిక కబ్జా యత్నంపై ఫిర్యాదు

కొల్లాపూర్, జనవరి 29: మండల పరిధిలోని కుడికిళ్ల శివారులో సర్వే నంబర్ 489లోని శ్మశాన వాటికను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సోమవారం మాలకులస్తులు స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గోవింద్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన షమీమ్ ఆ స్థలాన్ని కొనుగోలు చేసి, రహస్యంగా పట్టా చేసుకొని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని అందులో పేర్కొన్నారు.

సంతలో సెల్‌ఫోన్ దొంగల చేతివాటం

తిమ్మాజిపేట, జనవరి 29: మండల కేంద్రంలో ఆదివారం జరిగే సంతలో సెల్‌ఫోన్ దొంగలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కొన్ని వారాలుగా సంతకు వచ్చే వారి సెల్‌ఫోన్‌లో చోరీకి గురవుతున్నాయి. ఈ ఆదివారం కూడా ఇద్దరి సెల్‌ఫోన్‌లు చోరీ అయ్యాయి. నేరళ్లపల్లికి చెందిన మల్లేశ్, మండల కేంద్రానికి చెందిన మరో మహిళ ఫోన్ చోరీ అయ్యాయి. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంతబజార్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో చోరీ రికార్డు అయ్యిందీ. ఒక బాలుడు చోరీ చేస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు సంత రోజు బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రెండు బైక్‌లు చోరీ

నాగర్‌కర్నూల్, జనవరి 29: నాగర్‌కర్నూల్ పట్టణంలో రెండు బైక్‌లు చోరీ అయ్యాయి. శనివారం రాత్రి పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో రోడ్డు పక్కన నిలిపిన వాహనాన్ని గుర్తు తెలియని యువకుడు అపహరించాడు. అదేవిధంగా ఆదివారం తెల్లవారుజామున తెలకపల్లి మండలం కార్వంగకు చెందిన కుర్మయ్య తన బైక్‌ను దవాఖాన ఆవరణలో ఉంచి లోపలికి వెళ్లగా అపహరించారు. ఈ రెండు వాహనాలను తీసుకెళ్తున్న దృశ్యాలు సీ.సీ కెమెరాల్లో రికార్డు కావడంతో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక డంపుల పరిశీలన

వంగూరు, జనవరి 29 : మండలంలోని ఉల్పర, పోతారెడ్డిపల్లి గ్రామ శివారులోని దుందుభీ వాగు నుంచి అనుమతుల పేరుతో ఇసుకను తరలిస్తున్న డంపులను సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సురేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉల్పర, పోతారెడ్డిపల్లి సమీపంలో డంప్ చేసిన ఇసుకతో పాటు వారు తరలించే విధానాన్ని తాసీల్దార్ కార్యాలయంలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. టిప్పర్ల ద్వారా ఎలా తరలిస్తున్నారని వే బిల్లులను ఆయన పరిశీలించారు.

వ్యక్తి ఆత్మహత్య

పెద్దకొత్తపల్లి, జనవరి 29: మండలంలోని ముష్టిపల్లికి చెందిన కృష్ణయ్య(35) ఆత్మహత్యకు పాల్పడ్డారని ఎస్సై రాజు తెలి పారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో తనపొలంలో చెట్టుకు ఉరే సుకున్నాడని తెలిపారు. మృతుడి తండ్రి చెన్న య్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

మృతదేహం లభ్యం

నాగర్‌కర్నూల్, జనవరి 29: నాగర్‌కర్నూల్ కేసరి సముద్రం చెరువులో సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైంది. మృతదేహం బ్రిడ్జి సమీపంలోకి కొట్టు కురావడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో మృతదేహాన్ని వెలికి తీసి, జనరల్ దవాఖాన మార్చురీకి తర లించారు. మృతదేహం ఎవరిదన్నది తెలియ రాలేదు.